



# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | ఆదివారం -27- అక్టోబరు- 2024






POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU
MEDIA HOUSE
Complete Cinema Package
WITH BEST PRICE



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES
URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM



సినిమా-బజార్
Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | ఆదివారం -27- అక్టోబరు- 2024

# స్టైలిష్ డ్రెస్‌లో శ్రేయా మోడర్న్ లుక్.

శ్రేయా ధన్వంతరి తన అద్భుత నటనతో అందరినీ అకట్టుకుంటోంది. 2009లో జోష్ అనే తెలుగు సినిమాతో తన కెరీర్‌ను ప్రారంభించిన ఆమె, ది ఫ్యామిలీ మాన్ వెబ్ సిరీస్ ద్వారా విస్తృత ప్రశంసలు పొందింది. రీసెంట్‌గా, గన్స్ అండ్ గులాబ్స్ కూడా తన టాలెంట్‌ను ప్రదర్శించింది. భవిష్యత్తులో రాబోయే అద్భుత్ సినిమాలో నవాజుద్దీన్ సిద్దిఖీ, దయానా పెంటీతో కలిసి నటించనుంది. తాజాగా, "నైట్ లైన్" అనే క్యాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫొటో ద్వారా అభిమానులను మాయ చేసింది.



# ఫౌజీ పోరాటాలు

హీరోలు ఒకేసారి రెండు మూడు సినిమాలు చేసే రోజులు కావివి. ఒక సినిమానే ఏళ్ల తరబడి లాగుతున్న రోజులివి. కానీ ప్రభాస్ ప్రయాణం మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఒకే టైమ్‌లో రెండు మూడు సినిమాలను కానిచ్చేస్తున్నారాయన. మొన్నటిదాకా 'రాజా సాబ్' షూటింగ్‌లో బిజీబిజీగా గడిపారు ప్రభాస్. ఇప్పుడు ఆ సినిమాకు కాస్త గ్యాప్ ఇచ్చి, 'ఫౌజీ' సెట్‌లోకి అడుగుపెట్టారట. హను రాఘవపూడి డైరెక్షన్‌లో పీరియాడిక్ వార్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్నది. పీరియాడిక్ వార్ సీన్స్‌ని ప్రస్తుతం ప్రభాస్‌పై చిత్రీకరిస్తున్నారని సినీ సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ షెడ్యూల్ 20 రోజులపాటు జరుగుతుందట. ఇమాన్వి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక మైత్రీ మూవీమేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న విష యం తెలిసిందే. విశాల్ చంద్రశేఖర్ సంగీత దర్శకుడు.



# అమ్మాయి జౌనంది ఏకంగా..



ప్రియదర్శి, రూపా కొడువాయుర్ జంటగా ఇంద్రగంటి మోహన కృష్ణ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'సారంగపాణి జాతకం'. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన ఈ సినిమా డిసెంబర్ 20న విడుదల కానుంది. ఇటీవల చిత్రంలోని తొలి పాట 'సారంగో సారంగా' విడుదలైంది, దీన్ని రామజోగయ్యశాస్త్రి రాయగా, వివేక్ సాగర్ స్వరపరిచారు. ఈ పాటను ఆర్మాన్ మాలిక్ ఆలపించారు.

# 'దేవకీ నందన వాసుదేవ' వరల్డ్ వైడ్ థియేట్రికల్ రైట్స్ ని సొంతం చేసుకున్న శంకర్ పిక్చర్స్



సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరోగా నటించిన యాక్షన్ ఎంటైర్టైనర్ 'దేవకీ నందన వాసుదేవ'. అర్జున్ జంధ్యాల దర్శకుడు. సోమినేని బాలకృష్ణ నిర్మాత. శంకర్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 14న విడుదల కానుంది. డివైన్ ఎలిమెంట్స్‌తో కూడిన యాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటైర్టైనర్‌గా ఈ సినిమా రూపొందిందనీ, ప్రశాంత్‌వర్మ కథ, సాయిమాధవ్ బుర్రా సంభాషణలు సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. వారణాసి మానస కథానాయికగా నటించిన ఈ చిత్రానికి కెమెరా: ప్రసాద్ మూరెళ్ల, రసూల్ ఎల్లోర్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: నల్లపనేని యామిని, నిర్మాణం: లలితాంబిక ప్రొడక్షన్స్.

# గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్న న్యూ కాన్సెప్ట్ మూవీ 'ఓ అందాల రాక్షసి'



షెరాజ్ మెహదీ దర్శకత్వం వహిస్తూ హీరోగా నటిస్తున్న ప్రేమకథాచిత్రం 'ఓ అందాల రాక్షసి'. ఈ చిత్రానికి సంగీతం కూడా ఆయనే అందించడం విశేషం. విహాన్షి హెగ్డే, కృతి వర్మ కథానాయికలుగా నటిస్తున్నారు. సురేందర్ కౌర్ నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో షెరాజ్ మెహదీ ఈ సినిమా గురించి మాట్లాడుతూ, "ఇది మంచి కంటెంట్ ఉన్న లేడీ ఓరియెంటెడ్ మూవీ. అమాయక స్త్రీలు మోసపోయే పరిస్థితులను, మోసగాళ్లకు శిక్ష ఉండాలని చూపించాం" అని తెలిపారు.

# ప్రేక్షకులకు ఒక మంచి కొత్త సినిమా అందించాలనే "క" సినిమా చేశా - కిరణ్ అబ్బవరం



'నా గత చిత్రాలు కొన్నింటిలో కంటెంట్ పరంగా తప్పులు జరిగాయి. అలాంటివి రిపీట్ కాకుండా ఈ సినిమాను జాగ్రత్తగా తీశాం. ఇందులో అనవసరపు కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండవు. క్లైమాక్స్ ఘట్టాలు ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేస్తాయి' అన్నారు హీరో కిరణ్ అబ్బవరం. ఆయన నటించిన తాజా చిత్రం 'క' ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌కు సుజీత్, సందీప్ దర్శకత్వం వహించారు. శనివారం ట్రైలర్‌ను ప్రత్యేకంగా ప్రదర్శించారు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ.. ఈ సినిమాలో తాను పోషించిన వాసుదేవ్ పాత్రలో గ్రేషేడ్స్ కూడా కనిపిస్తాయని చెప్పారు. బీ, సీ సెంటర్ల ప్రేక్షకులే లక్ష్యంగా ఈ సినిమా తీశామని, 80వ దశకాన్ని ప్రతిబింబించేలా ప్రతీ సన్నివేశాన్ని అద్భుతంగా డిజైన్ చేశామని, కృష్ణగిరి అనే గ్రామంలో చోటుచుకునే అనూహ్య సంఘటనలు ప్రేక్షకుల్ని థ్రిల్‌కి గురిచేస్తాయని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: విశ్వాస్ డానియేల్, సతీష్ రెడ్డి మాసం, సంగీతం: సామ్ సీఎస్.